సమోరా

# వికసింపచేసిన పువ్వు

ఈ వారం శృంగారకథ

ఆమెనెక్కడా చూసినట్టు గుర్తులేదు. ఆమె మాత్రం నా వైపు నవ్వుతూ చూస్తోంది. సిటీ బస్‌స్టాప్ పల్చగా వుంది. ఆమె నా పక్కకి వచ్చి నిలబడి అంతసేపూ ప్రదర్శించిన చిరునవ్వుకి ఫుల్‌స్టాప్ పెట్టింది.

"ఎంతసేపయ్యిందండి నిలబడి?" అడిగిందామె.

ఆమె ప్రశ్నలో గౌరవముంది. పూర్వ పరిచయ మెల్లే చనువుంది.

"అయిదు నిమిషాలు" అన్నాను.

అన్నానే కాని ఆమెను గురించిన తర్కవితర్కం ఆపలేదు.

ఆమెనెక్కడ చూశాను? ఆమె ఎందుకు నవ్వుతూ చూచింది? చనువున్నట్టు పలకరించడమేమిటి?

"ఇంటికేనా వెళ్తున్నారు?" తిరిగి అడిగింది.

తలూపాను.

"మా స్నేహితురాలి యింటికి వెళ్లాను ఆలస్యమై పోయింది" అంది.

ఆమెను సంజాయిషీ ఎవరడిగారు? ఇంతకూ ఎవరామె?

"బస్సు యింకా రష్ తగ్గలేదండి. ఇందాక ఓ బస్సు పువ్వుల రథంలాగా వెళ్ళింది. అలా పక్కకి వెళ్లి కూల్‌డ్రింక్ తాగివచ్చాను."

చుట్టూ చూశాను.

ఆమె సంభాషణలు ఎవరూ వినడం లేదు కదా!

నా భయం నాది! ఆమె నాతో కల్పించుకుని మాట్లాడ్తోంది. మా యింటి దగ్గర్లోనే ఆమె వుంటుందేమో! మా యింట్లో వాళ్లకి పరిచయస్తురాలేమో?

చివరికామాటే అడిగాను.

ఆమె తిరిగి నవ్వింది మెల్లగా! గుసగుసలాడినట్లుగా.

"మీ ఇల్లెక్కడో తెలియదు. మీ ఇంట్లో ఎవరున్నారో కూడా తెలియదు."

"అయితే నవ్వుతూ ఎందుకు పలకరించడం?"

"ఏం! పలకరించకూడదా?"

"మరీ అంత చనువుగానా!"

"తప్పా!"

"కన్‌ఫ్యూజ్ అయ్యాను. తెలిసిన మొహాన్నే మర్చిపోయాననుకున్నాను."

"మీరు చాల అమాయకంగా వున్నారు. ఒక మగవాడ్ని ఒక ఆడది నవ్వుతూ పలకరించకూడదా! సిటీలో ఆ మాత్రం కలుపుగోలుతనం లేకపోతే ఎలా చెప్పండి!"

చూడబోతే నేనే తప్పుచేసినట్టు మాట్లాడ్తోందామె. అంతేకాదు తాను ఆడదాన్నని తెలియచెబుతోంది.

బస్‌షెల్టర్ ఖాళీ అయ్యింది. సిటీ బస్సులు ఇప్పుడప్పుడే రావని నిర్ధారణ అయినట్టుంది. ఉన్న ఒకరిద్దరూ ఏదో మార్గాలు ఎంచుకుని వెళ్ళిపోయారు.

నా ఆలోచనలు కనిపెట్టినట్టు ఆమె తిరిగి నవ్వింది.

"మనం కూడా ఆటో మాట్లాడుకుని వెళ్ళిపోదాం!" అంది నవ్వు ఆపి. ఆ భంగిమలో ఆమె కింది పెదిమ రవంత ఒంపు తిరగడం కనుబొమలు పైకెగరడం అదనపుటాకర్షణ లయ్యాయి.

మొదటిసారిగా ఆమెను పరిశీలనగా చూశాను.

చామనఛాయ. మరీ అంత పుష్టికరమైన మనిషి కాదు. బక్కపల్చటి మనిషీ కూడా కాదు. ఒకమాదిరి అందముంది మొహంలో. ఆమె ప్రదర్శిస్తున్న చనువువల్ల మాత్రమే 'ఆడది' అనే ఆకర్షణ కలుగుతోంది.

రోడ్డున ఖాళీగా పోయే ఆటోరిక్షాను పిల్చింది.

"చెప్పండి" వెళ్ళిపోదాము అంది.

"ఎక్కడికి" అని అడగబోయి నిగ్రహించుకున్నాను. అప్పటికే ఆటో డ్రైవర్ వెనక్కి వంగి మీటర్‌ను 'టంగ్‌టంగ్' మనిపించి మా యిద్దరి మొహాలనూ మార్చిమార్చి చూస్తున్నాడు.

ఆటోరిక్షా ఎక్కి కూర్చున్నాను. ఆమె యింటి యిల్లాలికంటె సహజంగా నా పక్కకి జరిగి కూర్చుంది.

"డైమన్ పార్క్ దగ్గరికి పోనియ్" అంది.

ఆటో కదిలింది.

ఆమె వైపు ప్రశ్నార్థకంగా చూశాను.

మా యిల్లు రైల్వే స్టేషన్ దగ్గర. డైమన్ పార్క్ దగ్గర మలుపు తిరగవలసిన పనిలేదు. ఆ మాటే అనబోయి ఆన్నాను. ఆమె కనుబొమలు పైకిలేచి పెదిమలు మందహాస పూర్వకంగా వంపుతిరిగాయి. ఆటోను డైమన్ పార్క్ దాటాక రెండో వీధిలో ఆపించింది.

ఏదో జరగబోతోంది. అదేమిటో ఇతమిద్ధంగా అర్థమవుతున్నప్పటికీ అదేమిటో పూర్తిగా నా చేతుల్లో లేదు. కాదు... కాదు... నా చేతిలోంచి జారిపోయి ఆమె చేతిలో పడిపోయింది.

ఆ యింటినెప్పుడూ చూడలేదు నేను.

మామూలు పెంకుటిల్లు. ఏనాడో కట్టిపారేసి యిక దానివైపు చూడనట్టుంది ఆ యిల్లు. రోడ్డువైపు గుమ్మం. వీధి దీపాలకాంతి ఆ యింటి ముంగిట్లో పడ్తోంది. రాత్రి ఏడుదాటుతోంది. ఆ సమయానికే వీధి ఖాళీ అయ్యింది. అక్కడొకరూ, ఇక్కడొకరూ నడవడం తప్పితే!

నిశ్చింతగా ఆ యింట్లోకి ఆమె వెనుకే నడిచాను.

ముందున్న గదిలో పాతకాలం నాటి కుర్చీ ఒకటి వుంది. గది మూలగా చుట్టచుట్టిన చాప, దానికవతల కిటికీలో పాతబడిపోయిన తలగడా, దుప్పటి వున్నాయి.

కుర్చీని సర్ది "కూర్చోండి!" అందామె.

"ఈ యింట్లో ఎవరుంటారు!" అడిగాను.

ఆమె లోపలి గదివైపోసారి చూచి, "ఇంటి యజమానులు ఈ దేశంలో లేరు. ఒకతను ఇంటికి అద్దెకిస్తోంటాడు" అంది.

"పర్మినెంట్‌గా ఒక్కరికే యివ్వడా!"

ఆమె నవ్వి "అలా అయితే అద్దె తక్కువస్తుంది కదా! ఈ రాత్రికి మనం యాభైరూపాయలు అద్దె యిస్తాం!" అంది.

గతుక్కుమన్నాను. అద్దెకు యాభై రూపాయలు పోతే...

"ఫరవాలేదు. నాకేమైనా యిస్తే యివ్వండి, లేకపోతే లేదు."

"అదేమిటి? డబ్బు యివ్వకుండానే వస్తావా నువ్వు?"

"మీ ఇష్టం? ఉంటే ఇద్దురుగానీ... లేకపోతే లేదు. మనిషి నాకు నచ్చకుండా ఈ ఇంటికి తీసుకురాను."

నా మనసును తిన్నగా తాకిన మాట అది. ఆమెకు నేను నచ్చాను. అందుకే ఎలాంటి ఖర్చూ లేకుండా నా దగ్గరికి వస్తోంది.

ఒక ఆడదానికి నేను నచ్చాను. ఒక ఆడదానికి నచ్చే సుగుణాలూ అందాలూ నాలో ఉన్నాయి. ఆ మాటంటూంటే తల్చుకుంటూంటే నాలో గర్వం రేగుతోంది.

"ఎవరూ..."

తలతిప్పాను.

ఎవరో మగాడు.

నావైపూ ఆమె వైపూ మార్చి మార్చి చూస్తున్నాడు.

"గది కావాలి!" అన్నదామె.

"ఎంతసేపు?" అంది గొంతులో సౌమ్యత లేదు. అలాగని కాఠిన్యం కూడా లేదు.

నా వైపు తిరిగిందామె "యాభై యివ్వండి" అంది.

"ఎంతసేపుంటారో చెప్పవేం!" ఆమె నా చేతిని తాకి "పదండి" అంటూ చాప అందుకుంది.



క్షణాల్లో ఆ గదిలోనే చాపపరచి దుప్పటి తలగడా సర్దింది. అతడికి యాభై నోటందించాను. అందుకుంటూ తల విసిరాడతను.

"మంచినీళ్ళు తాగుతారా" అడిగిందామె.

"వద్దు... ఇక్కడేనా... సంశయంగా ఆమెవైపూ, అతడివైపూ చూశాను."

అతడు భుజాలెగరేసుకుంటూ బయటికి నడిచి తన వెనుక తలుపు మూశాడు.

"వెళ్లిపోయాడు గదా! ఇంకేం" నన్ను మీదికి లాక్కుంది.

ఆరాటం! ఆరాటాన్ని మించిన ఉత్తేజం! రెండింటికీ మించి ఏదో అందుకోవాలన్న తపన!

ఆమెవద్ద నుండి అందుకోవలసినవేవీ కనిపించడం లేదు.

కొత్త ప్రదేశం! కొత్త స్త్రీ. వెలుపల మగవాడొకడు. కాచుకున్నాడన్న సంకోచం. ఆకలో దారిద్ర్యమో ఆమెను అర్పిపారేసి శరీరంలో ఆడసోయగం కాకుండా చేసినందువల్లో కాంక్ష పుట్టలేదు.

ఆమె నా దుస్తులు ఒల్చుతోంది. ఆమె చేతులు నాలో కోరికలు రగల్చాలనీ ఆ వేడిలో తానో సమిధగా పనికిరావాలనీ, తనకి నేను ఆర్థికంగా లాభపడాలనీ...

ఏదో స్వార్థం! మరేదో పరమార్థం!

ప్రపంచం మొత్తం సెక్స్ చుట్టూనే పరిభ్రమిస్తోందా!

లేదు.

ఆకలి! ఆకలి చుట్టూ...

ఆకలే ఆమెను వ్యభిచారం వైపు నెట్టుతోంది. ఆమెలో సిగ్గులేని తనాన్ని రెచ్చగొట్టింది ఆకలే. ఉన్నది జానెడే కడుపు! మూడు మూరల పొడవుండే మనిషిని సదరు జానెడు కుడుపూ బానిసను చేసుకుంది.

"అదేమిటండీ! టెన్షన్ రావడం లేదా!" ఆమె చేతివ్రేళ్లు అల్లిబిల్లిగా కదులుతున్నాయి.

లేదు. ఆలోచనలు తినేస్తోన్నాయి.

అతడెవరు! తనుకద్దెయిల్లు ఇచ్చి తాను వరండాలో కాచుకూర్చున్న అతడెవరు! అతడినామె ఎందుకు లెక్కచెయ్యడం లేదు. మా యిద్దరికీ ఏకాంతం కావాలని ఆమె బతిమాలలేదు. నా చేత యాభై రూపాయల నోట విసిరికొట్టించి అతడ్ని తృణీకారంగా చూచింది.

"ఇంతకీ అతడెవరు!"

"ఎవరో చెప్పకపోతే మీదికి రారా కొంపదీసి?" ఆమె పెదిమలు నా చెవిని కొరికాయి.

ఆనంద ప్రపంచపు లోతులు తియ్యాలి. ఆ పెదిమల తాపత్రయం పాపం. ఆమె నిరాశలో మునిగిపోయింది.

"ఏమిటండీ ఇది?"

"ఎవరతను?"



## పోలీస్ స్టేషన్ కెళ్ళండి

ఆదిత్య కోసం వెతికేవాళ్ళు ఇంట్లోనూ స్టూడియోలోనూ వెతకడంకన్నా పోలీస్ స్టేషన్లో వెతికితే మంచిదని సలహా ఇచ్చిందో నటి. అదేమిటని అడిగితే 'మనిషిలో మార్పేది? ఈ మధ్య ఓ అందమైన అమ్మాయి మారుతిలోంచి దిగుతూ వుండగా అదే రోడ్డులో వెళుతున్న ఆదిత్య ఆమెను చూసి కారు దారుణంగా రివర్స్ చేసి ఆమె కారు ప్రక్కన ఆపాడు. ఆ దెబ్బలో ఆ అమ్మాయి భయపడి గబుక్కున కారెక్కి అక్కడి నుంచి పారిపోయింది. ఆదిత్య చాలాసేపు ఆమె వెంటపడ్డాడు. ఇలా వుంటే ఎలామరి?' అంది.




"ప్చ్... నా భర్త!"

కొండలమీద బండరాళ్లు దొర్లుతున్నాయి. గుండెలో బడబాగ్ని జ్వాలలు రేగుతున్నాయి. నాటి పగలో పెళ్లినాటి అగ్ని, దాని చుట్టూ ప్రదక్షిణాలూ అంతా ఫ్లాష్‌గా కనిపిస్తున్నాయి.

'నిన్ను నేను జీవితాంతం భరించగలన్న హామీ ఆమె మొహంలో వెక్కిరింత మార్క్ ప్రశ్నలా ప్రత్యక్షమయ్యింది.

"ఏమిటండీ! ఎందుకలా అయిపోయారు?"

"... ... ..."

"ఆల్‌రైట్! నా వయసు పెద్దదై పోయింది. మీకు టీనేజ్ అమ్మాయి కావాలా!"

"... ... ..."

ఆమె నా మీద దుస్తులు కప్పింది.

తలుపు తెరపించి నన్ను నడిపించుకుంటూ వేరే ఇంటికి ధారితీసింది. రెండు వీధులకవతల ఇల్లు!

టీనేజ్ అమ్మాయి ఒక్కతే వుంది ఆ తాటాకుల ఇంట్లో.

దీపం వెలుగులో ఆమె కొడిగట్టిన చిరుదీపం లాగా వుంది. చిన్న వయసులో పెద్దపెద్ద అనుభవాలు చవిచూచినట్టు ఆ కొడిగట్టిన చిరుదీపం చెబుతోంది.

"రండి... రండి!" అందామె ఆదరంగా తెచ్చిపెట్టుకున్న కలుకు నవ్వుతో.

ఆ అమ్మాయికి పద్దెనిమిదేళ్లుంటాయి. వికసించబోతున్న నవ యవ్వనాలను మధ్యలోనే బలవంతంగా విచ్చుకునేలా చేసినట్టు ఆమెలో శరీర పొంకం. ఆమె కురిపించేవరకూ, విశృంఖలత్వాన్ని కోరు కుంటూన్న అప్పటి నా మనస్సూ అంతా కల్పి...

కొండలవాలులో పచ్చిన బయళ్లమీద అప్పుడే పుట్టిన శిశువల్లాగా మేమిద్దరం! వెన్నెలస్నానం చేస్తున్న నగ్న ప్రతిమల్లాగా మేమిద్దరం!

సూర్యుడు చూడని మడుగుల్లో ఆ మూలల్లో ఆ ఎత్తుపల్లాల్లో జాలువారే అందాలు నన్ను సేదదీర్చాయి.

ఆ అమ్మాయి ఎవరో కానీ నా నడివయసుకి తావెదికిపోయింది. నా మనసెరిగి ప్రవర్తించింది.

శృంగారం ఒక రసాస్వాదనీయమైన ప్రక్రియ.

స్త్రీ పురుషుల అరమరికలు లేని కలయికకు శృంగార భావన సహాయపడే విధానం ప్రకృతి దాచుకున్న రహస్యం.

"ఎంతకావాలి?" అడిగాను పర్స్ తీస్తూ.

"వంద!"

"ఇంతేనా!" పురుష స్వార్థానికి మూల్యం వందరూపాయలు.

ఆమె నవ్వింది. వయసుకి మించిన పెద్దరికం తెచ్చిపెట్టిన నవ్వు.

"ఎంత ఇస్తారు!"

"ఎంత అయినా సరే! ఇంత కాలం పాటు మెదడులో పట్టిపోయిన జిడ్డు వదిలిపోయింది.

"నాకు వద్దులెండి! మీరెంత యిచ్చినా మా నాన్నతాగుడుకే కదా!"

"మీ నాన్న ఎవరు!"

"మీకు సెంకుటింట్లో కనిపించిన పెద్ద మనిషి!"